నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
28 ఫిబ్రవరి 2024
పేజీలు 8

**దల్జీత్ సింగ్ చౌదరి**

సశస్త్ర సీమాబల్ (ఎస్ఎస్బీ) చీఫ్ (డైరెక్టర్ జనరల్)గా సీనియర్ ఐపీఎస్ అధికారి దల్జీత్ సింగ్ చౌదరిని కేంద్ర ప్రభుత్వం జనవరి 19న నియమించింది. ఆయన 1990 బ్యాచ్‌కు చెందిన ఉత్తరప్రదేశ్ క్యాడర్ ఐపీఎస్ అధికారి. దీనికంటే ముందు ఆయన సీఆర్‌పీఎఫ్ స్పెషల్ డైరెక్టర్ జనరల్‌గా పని చేశారు. భూటాన్, నేపాల్, భారత్ సరిహద్దుల్లో రక్షణ బాధ్యతలను ఎస్ఎస్బీ నిర్వహిస్తుంది. దీన్ని 1963లో ఏర్పాటు చేశారు.

# 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలోని పట్టణాల సంఖ్య?

గ్రూప్-1 ప్రత్యేకం



## పట్టణీకరణ - ఆర్థికాభివృద్ధి

- పట్టణాల్లో జనాభా పెరుగుదలే పట్టణీకరణ. ఇది ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో ఒక పరిణామం. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు అధిక అనుపాతంలో ప్రజల వలసను ఆర్థికాభివృద్ధి లక్షణంగా కూడా పేర్కొంటారు. ఒక దేశం మొత్తం జనాభాలో పట్టణ జనాభా శాతం ఆ దేశపు పట్టణీకరణ స్థాయిని తెలియజేస్తుంది.
- 2013లో ప్రపంచ జనాభా 7,137 మిలియన్లు. ఇందులో 52 శాతం పట్టణాల్లో నివసిస్తున్నారు. ఎక్కువ అభివృద్ధి చెందిన దేశాల్లో పట్టణ జనాభా శాతం 76 శాతం. తక్కువ అభివృద్ధి చెందిన దేశాల్లో పట్టణ జనాభా శాతం 47 శాతం.

| కొన్ని ప్రపంచ దేశాల్లో పట్టణ జనాభా శాతం | |
|---|---|
| జపాన్ | 91 శాతం |
| అమెరికా | 81 శాతం |
| ఇంగ్లండ్ | 80 శాతం |
| కెనడా | 80 శాతం |
| రష్యా | 74 శాతం |
| ఆస్ట్రేలియా | 66 శాతం |
| చైనా | 53 శాతం |
| భారత్ | 31 శాతం |

## పట్టణ ప్రదేశం - నిర్వచనం

- భారతదేశంలో 1971 జనాభా లెక్కల ప్రకారం కింది ప్రదేశాలను పట్టణ ప్రదేశాలుగా లెక్కిస్తున్నారు.

1) పురపాలక సంఘం, నగరపాలక సంఘం, కంటోన్మెంట్ బోర్డు లేదా ప్రకటిత పట్టణ ప్రాంత సంఘం ఉన్న ప్రదేశాలు.
2) కింది లక్షణాలున్న ప్రదేశాలు
   ఎ. కనీస జనాభా 5000
   బి. పని చేస్తున్న మగ శ్రామికుల్లో కనీసం 75 శాతం వ్యవసాయేతర ఆర్థిక కార్యకలాపాల్లో నిమగ్నమై ఉండటం
   సి. కనీస జనసాంద్రత చదరపు కిలోమీటరుకు 400 మంది ఉండటం

- దేశంలో పట్టణాలను 2001 నుంచి జనాభా ప్రాతిపదికన కింది విధంగా ఆరు తరగతులుగా వర్గీకరించారు.

1) తరగతి-1: 1,00,000 - అంతకంటే ఎక్కువ జనాభా
2) తరగతి-2: 50,000 నుంచి 99,000
3) తరగతి-3: 20,000 నుంచి 49,000
4) తరగతి-4: 10,000 నుంచి 19,000
5) తరగతి-5: 5,000 నుంచి 9,999
6) తరగతి-6: 5,000 కంటే తక్కువ జనాభా

- జనాభా లక్ష, అంతకంటే ఎక్కువగా ఉన్న ప్రదేశాలను నగరాలని (సిటీస్), లక్ష కంటే తక్కువగా ఉండే ప్రదేశాలను పట్టణాలని (టౌన్స్) అంటారు.

| సంవత్సరం | మొత్తం పట్టణాలు |
|---|---|
| 1991 | 4689 |
| 2001 | 5161 |
| 2011 | 7,935 |

- జనాభా 10 లక్షలు, అంతకంటే ఎక్కువగా ఉండే వాటిని మెట్రో నగరాలని అంటారు.
- 1971లో మిలియన్ కంటే అధిక జనాభా ఉన్న నగరాల సంఖ్య- 9
- 1981లో మిలియన్ కంటే అధిక జనాభా ఉన్న నగరాల సంఖ్య- 12
- 1991లో మిలియన్ కంటే అధిక జనాభా ఉన్న నగరాల సంఖ్య- 23
- 2001లో మిలియన్ కంటే అధిక జనాభా ఉన్న నగరాల సంఖ్య- 35
- 2011లో మిలియన్ కంటే అధిక జనాభా ఉన్న నగరాల సంఖ్య- 53

## మెగా సిటీస్

- కోటి లేదా 10 మిలియన్ల కంటే ఎక్కువ జనాభా గల పట్టణాలను మెగా సిటీస్ అంటారు.
- ప్రస్తుతం దేశంలోని మెగా సిటీల సంఖ్య- 3
  1) గ్రేటర్ ముంబై- 18.4 మిలియన్లు
  2) న్యూఢిల్లీ- 16.3 మిలియన్లు
  3) కోల్‌కతా- 14.1 మిలియన్లు

మిలియన్ కంటే అధిక జనాభా ఉండి గరిష్ఠంగా జనాభా ఉన్న మొదటి 7 నగరాలు

| నగరం | 2001 జనాభా | 2011 జనాభా |
|---|---|---|
| 1) గ్రేటర్ ముంబై | 16.4 మిలియన్లు | 18.4 మిలియన్లు |
| 2) ఢిల్లీ | 12.80 మిలియన్లు | 16.3 మిలియన్లు |
| 3) కోల్‌కతా | 13.2 మిలియన్లు | 14.1 మిలియన్లు |
| 4) చెన్నై | 6.4 మిలియన్లు | 8.7 మిలియన్లు |
| 5) బెంగళూరు | 5.7 మిలియన్లు | 8.5 మిలియన్లు |
| 6) హైదరాబాద్ | 5.5 మిలియన్లు | 7.7 మిలియన్లు |
| 7) అహ్మదాబాద్ | 4.5 మిలియన్లు | 6.4 మిలియన్లు |

### పట్టణ జనాభా శాతం

| సంవత్సరం | పట్టణ జనాభా (కోట్లలో) | పట్టణ జనాభా శాతం |
|---|---|---|
| 1901 | 2.58 | 10.84 |
| 1851 | 6.24 | 17.3 |
| 1991 | 21.7 | 25.7 |
| 2001 | 28.5 | 27.81 |
| 2011 | 37.5 | 31.16 |

అధిక పట్టణ జనాభా శాతంగల రాష్ట్రాలు

| | |
|---|---|
| 1) గోవా | (62.2) |
| 2) మిజోరం | (52.1) |
| 3) తమిళనాడు | (48.4) |
| 4) కేరళ | (47.7) |

అల్ప పట్టణ జనాభా శాతంగల రాష్ట్రాలు

| | |
|---|---|
| 1) హిమాచల్‌ప్రదేశ్ | (10) |
| 2) బీహార్ | (11.3) |
| 3) అసోం | (14.2) |

- అధిక పట్టణ జనాభా పెరుగుదల రేటును (2001-2011) కనబరిచిన రాష్ట్రాలు- 1 సిక్కిం (153 శాతం), 2) కేరళ (93 శాతం)

**అధిక పట్టణ జనాభా గల రాష్ట్రాలు**

1) మహారాష్ట్ర- 50.83 మిలియన్లు
2) ఉత్తరప్రదేశ్- 44.47 మిలియన్లు
3) తమిళనాడు- 34.95 మిలియన్లు

**తక్కువ పట్టణ జనాభా గల రాష్ట్రాలు**

1) అరుణాచల్‌ప్రదేశ్- 0.03 మిలియన్లు
2) మిజోరం- 0.06 మిలియన్లు
3) సిక్కిం- 0.15 మిలియన్లు

**పట్టణ అక్షరాస్యత**

- 2001లో పట్టణ అక్షరాస్యత రేటు- 79.92 శాతం ఉండగా, 2011లో 84.98 శాతానికి (+5.06 శాతం) పెరిగింది.
- 2001లో పురుషుల అక్షరాస్యత రేటు 86.27 శాతం ఉండగా, 2011లో 89.67 శాతానికి (+3.4 శాతం) పెరిగింది.
- 2001లో స్త్రీల అక్షరాస్యత 72.86 శాతం ఉండగా, 2011లో 79.92 శాతానికి (7.06 శాతం) పెరిగింది.

## మాదిరి ప్రశ్నలు

1. 2011 భారతదేశ జనాభా లెక్కల ప్రకారం పట్టణ ప్రాంతం అని పిలవడానికి దాని చదరపు కిలోమీటర్ల జనసాంద్రత ఎంత?
   1) 400 2) 500
   3) 450 4) 300
2. దేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 10 లక్షల జనాభా కంటే ఎక్కువ గల పట్టణ సముదాయాల సంఖ్య?
   1) 51 2) 53 3) 61 4) 35
3. 2011 జనాభా లెక్కల ప్రకారం అత్యధిక స్థాయిలో పట్టణీకరణ ఉన్న ప్రధాన రాష్ట్రాల వరుస క్రమాన్ని గుర్తించండి?
   ఎ. కేరళ బి. మహారాష్ట్ర
   సి. తమిళనాడు డి. గుజరాత్
   1) సి, ఎ, బి, డి 2) బి, డి, సి, ఎ
   3) బి, సి, డి, ఎ 4) ఎ, సి, బి, డి
4. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలోని పట్టణాల సంఖ్య?
   1) 5161 2) 7935
   3) 4041 4) 3799
5. 1951లో దేశంలో పట్టణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఏ అనుపాతంలో ఉన్నారు?
   1) ప్రతి ముగ్గురిలో ఒకరు
   2) ప్రతి నలుగురిలో ఒకరు
   3) ప్రతి ఐదుగురిలో ఒకరు
   4) ప్రతి ఆరుగురిలో ఒకరు
6. పట్టణ జనాభాకు సంబంధించి మొదటి మూడు స్థానాలు పొందిన రాష్ట్రాలు?
   ఎ. మహారాష్ట్ర బి. ఉత్తరప్రదేశ్
   సి. ఆంధ్రప్రదేశ్ డి. తమిళనాడు
   1) ఎ, బి, డి 2) ఎ, సి, డి
   3) బి, సి, డి 4) ఎ, బి, సి
7. 1971 జనాభా లెక్కల ప్రకారం పట్టణాలు అంటే ఏవి?
   ఎ. కనీస జనాభా 5000 మంది ఉండాలి
   బి. జనసాంద్రత చదరపు కి.మీ. 400 మంది ఉండాలి
   సి. పని చేస్తున్న పురుష శ్రామికుల్లో కనీసం 75 శాతం మంది వ్యవసాయ ఆర్థిక కార్యకలాపాల్లో నిమగ్నమై ఉండాలి
   1) ఎ, బి 2) బి, సి
   3) ఎ, సి 4) ఎ, బి, సి
8. ప్రతిపాదన (ఏ): 2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తం జనాభాలో పట్టణ జనాభా శాతం- 31.16 శాతం
   కారణం (ఆర్): 1951 నుంచి 2011 మధ్య పట్టణ జనాభా పెరుగుతూనే ఉంది
   1) ఏ, ఆర్ సరైనవి, ఏ కు ఆర్ సరైన వివరణ
   2) ఏ, ఆర్ సరైనవి, ఏ కు ఆర్ సరైన వివరణ కాదు
   3) ఏ సరైనది, ఆర్ తప్పు
   4) ఏ తప్పు, ఆర్ సరైనది
9. పట్టణ మురికివాడల్లో నివసించే పేదవారికి గృహాలు నిర్మించే కార్యక్రమం ఏది?
   1) భారత్ నిర్మాణ్ 2) SEPUP
   3) VAMBAY 4) RAY
10. ఏ సంవత్సరం నాటికి గ్రామీణులందరికి ఇళ్లు సమకూర్చడం ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ ప్రధాన ఉద్దేశం?
    1) 2024 2) 2021
    3) 2022 4) 2023
11. కింది వాటిని జతపర్చండి?
    పథకం సంవత్సరం
    ఎ. SEEUY 1. 1983-84
    బి. SEPUP 2. 1986
    సి. NRY 3. 1989
    డి. SJSRY 4. 1997
    1) ఎ-2, బి-1, సి-3, డి-4
    2) ఎ-1, బి-3, సి-2, డి-4
    3) ఎ-1, బి-2, సి-4, డి-3
    4) ఎ-1, బి-2, సి-3, డి-4
12. నెహ్రూ రోజ్‌గార్ యోజన, UBSP (అర్బన్ బేసిక్ సర్వీసెస్ ఫర్ పూర్) పథకాలను దేనిలో విలీనం చేశారు?
    1) ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన
    2) PURA
    3) స్వర్ణ జయంతి షహరీ రోజ్‌గార్ యోజన
    4) రాజీవ్ ఆవాస్ యోజన
13. కింది వాటిలో సరైనవి గుర్తించండి?
    ఎ. 2011 జనాభా లెక్కల ప్రకారం అత్యధిక మురికి వాడలున్న రాష్ట్రం- తమిళనాడు
    బి. 2011 జనాభా లెక్కల ప్రకారం అత్యధిక మురికి వాడలున్న జనాభా ఎక్కువగా గల రాష్ట్రం- మహారాష్ట్ర
    1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు
14. స్లమ్ క్లియరెన్స్ యాక్ట్‌ను ఎప్పుడు చేశారు?
    1) 1969 2) 1956
    3) 1960 4) 1988

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-1, | 2-2, | 3-1, | 4-3, |
| 5-4, | 6-1, | 7-1, | 8-1, |
| 9-3, | 10-3, | 11-4, | 12-3, |
| 13-3, | 14-2. | | |

పన్నాల శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

